# 7వ అధ్యాయం

## 7.0 వివాద పరిష్కార యంత్రాంగం

ప్రాజెక్టు స్థాయి ఆర్ అండ్ ఆర్ కమిటీ:

### 7.1 ప్రాజెక్టు స్థాయిలో ఆర్ అండ్ ఆర్ కమిటీ:

ఎ) ఈ విధానం వర్తించే ప్రతి ప్రాజెక్టు విషయంలో పునరావాస, సహాయ కమిటీగా పిలవబడే ఆ ప్రాజెక్టు యొక్క అడ్మినిస్ట్రేటర్ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేయాలి. ఈ కమిటీ, ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల పునరావాస, సహాయ పథకం / ప్రణాళిక అమలు, ప్రగతిని పర్యవేక్షించి, సమీక్షిస్తుంది.

బి) పైన తెలియజేసినట్లుగా ఏర్పాటు చేసినట్టి పునరావాస, సహాయ కమిటీలో ఇతర విషయాలతోపాటు ఈ క్రిందివారు ఆ కమిటీలో సభ్యులుగా ఉండాలి:-

1) ప్రభావిత జోనులో నివసిస్తున్నట్టి పి.ఎ.పి. మహిళా ప్రతినిధి ఒకరు.

2) ప్రభావిత జోనులో నివసిస్తున్నట్టి షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన పి.ఎ.పిలలో నుండి ఒక్కొక్క ప్రతినిధి.

3) ఒక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఒకరు.

4) ప్రధాన బ్యాంకు ప్రతినిధి ఒకరు.

5) ప్రభావిత జోనులోగల పి.ఆర్.ఐ. చెయిర్ పర్సన్.

6) ప్రభావిత జోనులోని స్థానిక ఎం.పి.లు / ఎం.ఎల్.ఏ.లు

సి) పునరావాస, సహాయ కమిటీ వ్యవహార నిర్వహణా విధానాన్ని సంబంధిత ప్రభుత్వం రూపొందించాలి.

వివాదాల పరిష్కార యంత్రాంగం:

### 7.2 సమస్యల పరిష్కార విభాగం.

ఎ) ఈ విధానం వర్తించే ప్రతి ప్రాజెక్టు విషయంలో పి.ఎ.ఎఫ్.ల సమస్యలను పరిష్కరించడం కోసం పునరావాస, సహాయ కమీషనర్ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం ఒక సమస్యల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలి.

బి) ఈ సమస్యల పరిష్కార యంత్రాంగం యొక్క సమ్మేళనం, అధికారాలు, విధులు, ఇతర విషయాలకు సంబంధించిన కార్య విధానాలు సంబంధిత ప్రభుత్వం నిర్దేశించినట్టి విధంగా వుండాలి.

సి) ఈ విధానం క్రింద సమకూర్చిన ఆర్ అండ్ ఆర్ ప్రయోజనాలను అనుమతించడంలో ఏదేని ప్రాజెక్టు ప్రభావిత కుటుంబం నష్టపోయి నట్లయితే తమ సమస్యలను పరిష్కరించుకోవడం కోసం ఈ సమస్యల పరిష్కార యంత్రాంగానికి ఒక పిటీషను దాఖలు చేయవచ్చును.

డి) ఈ సమస్యల పరిష్కార యంత్రాంగానికి సమర్పించే ఫిర్యాదుల నమూనా, విధానం వివరాలు, ఫిర్యాదులను అందజేయవలసిన మరియు వాటిని పరిష్కరించాల్సిన కాలపరిమితి వంటి విషయాలు సంబంధిత ప్రభుత్వం నిర్దేశించినట్టి విధముగా ఉండాలి.

**సమస్యల పరిష్కార యంత్రాంగం:**

7.3 ప్రాజెక్టు స్థాయిలో అడ్మినిస్ట్రేటర్ / ఆర్ అండ్ ఆర్ కమిటీ చేసిన పునరావాస, సహాయాలకు సంబంధించిన నిర్ణయాలపై అందే అన్ని ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించడానికి సమస్యల పరిష్కార యంత్రాంగం అధికారం కలిగివుంటుంది. అట్టి సమస్యలను పరిష్కరించడంకోసం తాము సముచితమని భావించినట్టి రీతిలో పునరావాస సహాయ అడ్మినిస్ట్రేటరుకు ఆదేశాలను జారీ చేస్తుంది.

7.4 జాయింట్ కలెక్టరు హెూదాకు తక్కువకానట్టి ఎవరేని అధికారికి ఈ పాలసీ ద్వారా లేదా ఈ పాలసీ క్రింద ప్రధానం చేయబడ్డ పరిపాలక అధికారాలు, ఆయనపై ఉంచిన విధులను లిఖిత పూర్వక ఉత్తరువు ద్వారా పునరావాస సహాయ కమీషనరు అప్పగించ వచ్చును.

7.5 **అంబుడ్స్‌మన్[1]:**

ఎ) ఈ విధానంలోని అంశాలపై ఉత్పన్నమయ్యే సమస్యలను నియమిత కాలంలో పరిష్కరించుటకు, సంబంధిత ప్రభుత్వం, నిర్ధారించబడే పద్ధతిలో, ఒక అంబుడ్స్‌మన్‌ను నియమించాలి.

బి) ఈ విధానం క్రింద సమకూర్చిన ఆర్ అండ్ ఆర్ ప్రయోజనాలు ఇవ్వడంలో నష్టం జరిగిందని భావించిన ఏదేని ప్రాజెక్టు ప్రభావిత వ్యక్తి, తన సమస్యల పరిష్కారంకోసం తగిన పిటీషను అంబుడ్స్‌మన్‌కు దాఖలు చేయవచ్చును.

సి) అంబుడ్స్‌మన్‌కు సమర్పించే ఫిర్యాదుల నమూనా, విధానం వివరాలు, ఫిర్యాదులను అందచేయవలసిన మరియు వాటిని పరిష్కరించాల్సిన కాలపరిమితి వంటి విషయాలు, సంబంధిత ప్రభుత్వం నిర్దేశించినట్టి విధంగా ఉండాలి.

డి) పునరావాస సహాయానికి సంబంధించి పునరావాస, సహాయ అడ్మినిస్ట్రేటర్ లేక పునరావాస సహాయ కమిటీల నిర్ణయానికి వ్యతిరేకంగా వచ్చిన అన్ని ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించు అధికారం అంబుడ్స్‌మన్‌కు ఉంటుంది మరియు అంబుడ్స్‌మన్, అవసరమైన సంస్థకు పునరావాస సహాయ అడ్మినిస్ట్రేటరుకు (నియమించబడి ఉన్నట్లయితే లేక నియమింప బడనట్లయితే పునరావాస, సహాయం కోసం నియమింపబడ్డ ఇతర సీనియర్ ప్రభుత్వ అధికారికి లేక జిల్లా కలెక్టరు / డిప్యూటీ కమీషనరుకు) ఈ విధానాన్ని అమలు చేయుటకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి, తగిన ఆదేశాలు ఇవ్వవచ్చును.

ఇ) అవసరమైన సంస్థ తరపున ఏదేని ప్రాజెక్టుకోసం భూమి లేక ఇతర ఆస్తుల సేకరణకు సంబంధించిన నష్ట పరిహార అవార్డు పై వివాదాలు, భూసేకరణ చట్టం 1894 లేక అప్పట్లో అమలులోవున్న కేంద్ర లేక రాష్ట్ర ప్రభుత్వ చట్టాలకు లోబడి పరిష్కరించబడును. అట్టి వివాదాలు, అంబుడ్స్‌మన్ విధుల పరిధిలోకి రావు.

1. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.134, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం, ఎల్.ఎ. IV ఆర్ అండ్ ఆర్) శాఖ, తేది.13-11-2009 ద్వారా చేర్చబడినది.

## 7.6 అంతర్ రాష్ట్ర ప్రాజెక్టులు:

ఎ) ప్రాజెక్టు ప్రాంతం ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలలో లేదా కేంద్రపాలిత ప్రాంతంలో ఉన్న సందర్భంలో, ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలు, ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆయా ప్రాంతాలలో నివసిస్తున్నప్పుడు, లేదా పునరావాసం కల్పించాలని ప్రతిపాదించి నప్పుడు, ఆయా రాష్ట్రాలు లేదా కేంద్ర ప్రభుత్వం, ఒకరితో ఒకరు సంప్రదించి, ఈ పాలసీ ప్రయోజనాల కోసం పునరావాస సహాయ అడ్మినిస్ట్రేటర్‌ను, పునరావాస సహాయ కమీషనరును నియమించవచ్చును.

బి) పునరావాస, సహాయ ప్రణాళికలు / పథకాలు అమలు విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత పరిపాలనా యంత్రాంగం పరస్పరం చర్చించాలి. ఈ పాలసీలో విధించిన కార్యవిధానాన్ని అనుసరించి అంగీకరించినట్లుగా రాష్ట్రంలోని పునరావాస సహాయ అడ్మినిస్ట్రేటర్ లేదా కేంద్రపాలిత ప్రాంత పరిపాలనా యంత్రాంగం ఉమ్మడి ప్రణాళిక/పథకాన్ని ప్రకటించాలి.

సి) పథకాలు / ప్రణాళికల అమలులో ఏదేని ఇబ్బంది ఏర్పడినట్లయితే, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు (భూవనరుల శాఖ) వారి నిర్ణయం కోసం తెలపాలి. సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతం కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉండాలి.

